కాళేశ్వరంలో కుంభాభిషేకానికి ఏర్పాట్లు

పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో వెంకటేశ్వర్లు

మహదేవపూర్(కాళేశ్వరం), ఫిబ్రవరి 5 : మండలంలోని కాళేశ్వరముక్తీశ్వర ఆలయంలో ఈ నెల 7,8,9 తేదీల్లో నిర్వహించనున్న మహాకుంభాభిషేక మహోత్సవానికి అధికారులు ఏర్పాట్లు చేపడుతున్నారు. బుధవారం కాళేశ్వరం ప్రధాన ఘాట్‌లో గోదావరి నదిలో అడ్డుగా ఉన్న బండ రాళ్లను అధికారులు జేసీబీతో తొలగిస్తున్నారు. గోదావరి తీరంలో పేరుకున్న చెత్తాచెదారాన్ని తొలగించారు. అధిక సంఖ్యలో భక్తుల రానున్న నేపథ్యంలో గోదావరి నదిలో పుణ్యస్నానాలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు చేపడుతున్నామని ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు. తాగునీటి వసతి, చలువ పందిల్లు, అత్యవసర సేవలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీవో ప్రసాద్, జీపీ కార్యదర్శులు సమ్మయ్య, మంజూర్, సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ల అరెస్ట్

ములుగు పీఎస్ ఆవరణలో మాజీ సర్పంచ్‌లు

ములుగురూరల్/టేకుమట్ల/ఏటూరునాగారం, ఫిబ్రవరి 5 : రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని మాజీ సర్పంచ్‌ల సంఘం డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంగా హైదరాబాద్ వెళ్లకుండా మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి విడుదల చేశారు. ఈ సందర్భంగా అరెస్ట్ అయిన మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టేకుమట్ల మండల మాజీ సర్పంచ్‌లు కొలిపాక రాజయ్య, ఉద్దమారి మహేశ్, గునిగంటి మహేందర్, పండుగ శ్రీను, ఉమేందర్‌రావు, ఏటూరునాగారంలో ఈసం రామ్మూర్తి, దొడ్డ కృష్ణదేవేందర్, ములుగు మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు, శివతండా మాజీ సర్పంచ్ పాప పవన్ నాయక్, మాజీ సర్పంచ్‌లు దాసరి రమేశ్, మిద్దెబోయిన రాములు, మోరె రాజయ్య, తిరుపతి, కల్పనరూప్‌సింగ్ అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

శ్రీధర్‌రావు కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

శ్రీధర్‌రావును పరామర్శిస్తున్న ఎర్రబెల్లి

ములుగురూరల్, ఫిబ్రవరి 5 : ములుగు జిల్లా 'నమస్తే తెలంగాణ' ఇన్‌చార్జి బోయినపల్లి శ్రీధర్‌రావు తల్లి బోయినపల్లి సరోజన జనవరి 29న మృతి చెందారు. బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హనుమకొండ ఎన్‌జీవోస్ కాలనీలోని శ్రీధర్‌రావు ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. సరోజన మృతికి గల కారణాలను ఆమె భర్త బోయినపల్లి సత్యనారాయణరావు, కుమారులు శ్రీధర్‌రావు, అనిల్‌రావును అడిగి తెలుసుకొని ద్రిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె చిత్రపటం వద్ద పూల మాల వేసి నివాళులర్పించారు.

అప్రెంటిస్‌షిప్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

కాటారం ఐటీఐ ప్రిన్సిపాల్ భిక్షపతి

కాటారం, ఫిబ్రవరి 5 : మండల కేంద్రంలోని కాటారం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ)లో ఈ నెల 10న నిర్వహించే పీఎంఎన్‌ఏఎం(ప్రైమ్ మినిస్టర్ నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా)ను అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని హాజరై సద్వినియోగం చేసుకోవాలని ఐటీఐ ప్రిన్సిపాల్ భిక్షపతి బుధవారం ఓ ప్రకటనలో కోరారు. ఎలక్ట్రిషియన్, ఫిట్టర్ ట్రేడ్‌లలో ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ అప్రెంటిస్‌షిప్ మేళాకు అర్హులన్నారు. ఈ అప్రెంటిస్ షిప్ మేళాకు ప్రముఖ కంపెనీలైన ఆదర్శ, వరుణ్ మోటార్స్, శ్రీధర్ ప్రైవేట్ లిమిటెడ్లతోపాటు పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్న అభ్యర్థులు లేటెస్ట్ బయోడేటా ఫారం, అప్రెంటిస్‌షిప్ రిజిస్ట్రేషన్ కాపీ, ఎస్సెస్సీ, ఐటీఐ మెమోలు, కులం, ఆధార్‌కార్డులు, రెండు ఫొటోలతో 10వ తేదీ ఉదయం 10గంటలకు కాటారం ఐటీఐ కళాశాలలో సంప్రదించాలని ఆ ప్రకటనలో ప్రిన్సిపాల్ భిక్షపతి పేర్కొన్నారు.

ఓటరు జాబితాపై సమావేశం

రేగొండ, ఫిబ్రవరి 5 : రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితాపై వివిధ పార్టీల రాజకీయ నాయకులతో ఎంపీడీవో రాంప్రసాద్ సమావేశం నిర్వహించారు. కొత్తపల్లిగోరి మండలంలోని చిన్నకోడెపాక, కొన్నారావుపేట గ్రామపంచాయతీలతోపాటు ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామాలైన కొత్తపల్లి(కే) బాలయ్యపల్లె గ్రామపంచాయతీలోని ఓటరు జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలుపాలని ఎంపీడీవో రాంప్రసాద్ కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUILDING FOR SALE

★H.No: 2-6-75, Circuit House, Nakalgutta Hanamkonda, Ground floor Bldg, 160.7 Sq.yds, 1000 sqft RCC buildup area, East Facing, 1.15 Cr. Clear tittle, Brokers pls excuse. **Contact: 9949912347, 999896 12347, 63025 53816.**
NTW-332462

CHANGE OF NAME

I, **POCHAMPELLY HARITHA W/o BHAGAVAN REDDY,** R/o. H.No: 3-40/1, Varikole (V), Nadikuda (M), Hanumakonda Dist - 506391 T.G. Changed my name from **UMADEVI B D/o RAJI REDDY B** to **POCHAMPELLY HARITHA W/o BHAGAVAN REDDY,** for all purposes.

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-326545

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

- బలం పెరిగితేనే అధికార పార్టీకి భయం పుడుతుంది
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- బీఆర్ఎస్ కార్యకర్తలతో పరకాలలో సమావేశం
- పాల్గొన్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్రజ్యోతి

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, గండ్ర జ్యోతి

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 5 : బీఆర్ఎస్ పార్టీ బలం, బలగం పెరిగితేనే అధికార పార్టీకి భయం పుడుతుందని, స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తాచాటాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మొగుళ్లపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ మాజీ జడ్పీ చైర్‌పర్సన్ గండ్రజ్యోతితో కలిసి బుధవారం పరకాలలో తన నివాసంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ బలోపేతానికి గ్రామ కమిటీలు ముఖ్యభూమిక పోషిస్తాయన్నారు. ఈ క్రమంలోనే మండలంలోని అన్ని గ్రామాల్లో కమిటీలు వేసి గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. సమిష్టిగా కార్యకర్తలు కష్టపడితే రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు తథ్యమన్నారను. ఒట్లు పెట్టి ప్రజలకు మాట ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందనీ, ప్రభుత్వంపై నమ్మకం కోల్పోతున్నారన్నారు. రానున్న కాలం బీఆర్ఎస్ పార్టీ దేనని, అందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని సూచించారు. గత శాసన సభ ఎన్నికల్లో జరిగిన తప్పులను సరిదిద్దుకొని ముందు కెళ్లాలన్నారు. అలసత్వం వహించి క్రమశిక్షణ రహితంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పరకాలలోని సొంత ఇంట్లో మీ అందరికీ అందుబాటులో ఉంటున్నానన్నారు. ఎన్ని కష్టాలైన ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని నియోజకవర్గ ప్రజల పక్షాన అండగా నిలబడతానని చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ చాలా క్లారిటీగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, పార్లమెంట్ సభ్యుల వేదికగా భూపాలపల్లి నియోజకవర్గంలో గండ్ర వెంకటరమణారెడ్డినే నాయకత్వం వహిస్తారని చెప్పారన్నారు. భూపాలపల్లికి తనకు సంబంధం లేదని, భూపాలపల్లికి పోనని మధుసూదనచారి అందరి ముందు మైక్‌లో చెప్పాడని గుర్తు చేశారు. అలా చెప్పిన తరువాతే మధుసూదనచారికి శాసనమండలి ప్రతిపక్షనేత అవకాశం ఇచ్చారని కార్యకర్తలకు వివరించారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : గండ్రజ్యోతి

బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ మాజీ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. కష్టపడిన వారికి పార్టీ అండగా నిలుస్తుందని ఆమె గుర్తు చేశారు. కంటికి రెప్పలా కార్యకర్తలను కాపాడుకుంటామని మీ బలగమే మా బలమని కార్యకర్తలకు వర్ణించారు. ఆరు గ్యారెంటీలు అమలు అయ్యేదాకా కొట్లాడుదామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ బలగం పెరిగితే ప్రభుత్వానికి చెంపపెట్టులా మనం ఎదుగుతామన్నారు. స్థానిక ఎన్నికల వ్యూహంపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కాలువల్లో నీరు రాక పంట పొలాలు బీడు బారుతున్నాయన్నారు. కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలోని పనిచేద్దామని, భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ అధికారం చేయబడుతుందని వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండ ల అధ్యక్షుడు బలుగూరి తిరుపతిరావు, చిట్యాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కొడారి రమేశ్, మాజీ జడ్పీటీసీ జోరుక సదయ్య, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, నాయకులు రాజేందర్, ప్రభాకర్‌రెడ్డి, శ్యాం సుందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డీడబ్ల్యూవో, సీడీపీవో వివాదంపై విచారణ

వెంకటాపురం(నూగూరు), ఫిబ్రవరి 5 : ములుగు జిల్లా ఇన్‌చార్జి డీడబ్ల్యూవో శిరీష, సీడీపీవో ధనలక్ష్మీల వివాదంపై బుధవారం సీఐడీఎస్ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ సునంద, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్‌జే డీ ఝాన్సీలక్ష్మీ బాయిలు విచారణ చేపట్టారు. ఈ మేరకు వారు మండలకేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. వివాదానికి తలెత్తిన కారణాలను వారిని అడిగి తెలుసుకున్నారు. పూర్తి విచారణ అనంతరం నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించిన అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిసింది.

తీన్మార్ మల్లన్నపై ఎస్సైకి ఫిర్యాదు

గోవిందరావుపేట, ఫిబ్రవరి 5 : మండల రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు బుధవారం తీన్మార్ మల్లన్నపై పస్రా పీఎస్‌లో ఎస్సై కమలాకర్‌కు ఫిర్యాదు చేశారు. వరంగల్ జరిగిన సభలో రెడ్డీలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. రెడ్డీలను అవమానకరంగా మాట్లాడిన తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు సూదిరెడ్డి జనార్దన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, లింగారెడ్డి, మల్లారెడ్డి, యాదగిరిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, ఎల్లారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సాంబశివరెడ్డి, రవీందర్‌రెడ్డి, సంధ్యారెడ్డి, రమాదేవి, పూలమ్మ, సమ్మక్క పాల్గొన్నారు.

భారాలను పెంచే విధంగా బడ్జెట్

ములుగురూరల్, ఫిబ్రవరి 5 : సంపన్నులకు రాయితీలు, పేదలపై భారాలు పెంచే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమవేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఒక్క రూపాయి కూడా రుణమాఫీ చేయకుండా పేదలపై భారాలు పెంచే విధంగా బడ్జెట్ ఉన్నదన్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండీ గఫూర్‌పాషా, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు రత్నం ప్రవీణ్, తోకల రవి, ప్రజా సంఘాల నాయకులు కలువల రవీందర్, లక్ష్మణ్, చంటి, ప్రియదర్శిని, భరత్ పాల్గొన్నారు.

జిల్లాకు ఉత్తమ ఉద్యాన విభాగంలో రోలింగ్ ట్రోఫీ

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 5 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 4వ తేదీన నిర్వహించిన గార్డెన్ ఫెస్టివల్ పోటీల్లో జయశంకర్ భూపాలపల్లి ఐడీవోసీ కార్యాలయానికి ఉత్తమ ఉద్యాన విభాగంలో రోలింగ్ ట్రోఫీ, గోల్డెన్ గ్రీన్ సర్టిఫికెట్ లభించడంపై కలెక్టర్ రాహుల్ శర్మ హర్షం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 4న హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన 8వ గార్డెన్ ఫెస్టినల్, 2వ అర్బన్ ఫార్మింగ్ ఫెస్టివల్ ముగింపు ఉత్సవం సందర్భంగా ఈ అవార్డు ప్రదానం చేశారని తెలిపారు. జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి కే శ్రీకాంత్‌రెడ్డి ఈ అవార్డును అందుకున్నారని తెలిపారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయంలోని కలెక్టర్ చాంబర్‌లో శ్రీకాంత్‌రెడ్డి కలెక్టర్ రాహుల్‌శర్మను మర్యాదపూర్వకంగా కలిసి అవార్డును అందజేశారు.

పోలీసు స్టేషన్‌కు సీపీఎం నాయకుల తరలింపు

వాజేడు, ఫిబ్రవరి 5 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ బుధవారం సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక నాయకులు మండలకేంద్రంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. నాయకులను పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లడాన్ని సీపీఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు ఖండించారు. బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం చేశారన్నారు. కార్యక్రమంలో జెజ్జరి దామోదర్‌రావు, కృష్ణబాబు, దేవయ్య, ముత్తయ్య, సౌమ్య, ఆదినారాయణ పాల్గొన్నారు.

వాహనాల బహిరంగ వేలం

కాటారం, ఫిబ్రవరి 5 : మండలకేంద్రంలోని ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో వివిధ ఘటనల్లో పట్టుబడిన వాహనాలను బుధవారం బహిరంగ వేలం వేశారు. జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ లింగాచారి ఆధ్వర్యంలో ఎస్సై కిష్టయ్య తొమ్మిది ద్విచక్ర వాహనాలను వేలం వేశారు. వీటికి జీఎస్టీతో సహా రూ.1,50,108 ఆదాయం వచ్చిందని కిష్టయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ హెడ్‌కానిస్టేబుల్ రాంచందర్, కానిస్టేబుళ్లు కోటేశ్వర్, రామకృష్ణ, కవిత తదితరులు ఉన్నారు.

గ్రావెల్ తరలింపును అడ్డుకున్న నాయకులు

గ్రావెల్ తరలింపును అడ్డుకుంటున్న సీపీఎం నాయకులు

వాజేడు, ఫిబ్రవరి 5 : మండల కేంద్రం నుంచి అక్రమంగా ఏటూరునాగారంలోని ఇసుక ర్యాంపునకు లారీలలో తరలిస్తున్న గ్రావెల్ తరలింపును బుధవారం సీపీఎం నాయకులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ రెవెన్యూ, మైనింగ్ అధికారులు గుత్తేదారుకు సర్వేనంబర్లు 2/6,14/3/34/2,2/5,1/4లలోని పట్టా భూముల్లో గ్రావెల్ తవ్వకానికి అనుమతులు ఇచ్చారని, కానీ గుత్తేదారు మాత్రం ప్రభుత్వ భూమిలో తవ్వకాలు చేపడుతున్నట్లు తెలిపారు. అధికారులు కూడా ఎక్కడ తవ్వకాలు చేపట్టినా తమకు అభ్యంతరం లేదని చెప్పడంతో గుత్తేదారు ప్రభుత్వ భూమిలో తవ్వకాలు చేపట్టడంపై వారు పలు ఆరోపణలు వ్యక్తం చేశారు.

దీనిపై కలెక్టర్, ఐటీడీఏ పీవో తగు విచారణ చేపట్టి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు జెజ్జరి దామోదర్, గుగ్గిళ్ళ దేవయ్య, బచ్చల కృష్ణబాబు, తోలెం ముత్తయ్య పాల్గొన్నారు.

అక్రమ గ్రావెల్ తవ్వకాలు నిలిపివేయాలని వినతి

వాజేడు మండలంలోని ప్రభుత్వ ఐటీఐ కాలేజీ సమీపంలో జరుగుతున్న గ్రావెల్ తవ్వకాలను నిలిపివేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ శ్రీరాముల శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. సంఘం రాష్ట్ర కమిటీ నాయకుడు జెజ్జరి దామోదర్ మాట్లాడుతూ ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా గ్రావెల్ తవ్వకాలకు మైనింగ్ ఏడీ, రెవెన్యూ అధికారులు అనుమతులు ఇస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సదరు కాంట్రాక్టర్‌పై కేసు నమోదు చేయాలని, అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బచ్చల కృష్ణబాబు, తోలెం ముత్తయ్య, పునెం కృష్ణబాబు, జెజ్జరి ఆదినారాయణ పాల్గొన్నారు.

నేటి బస్సు యాత్రను జయప్రదం చేయాలి

గణపురం, ఫిబ్రవరి 5 : విద్యుత్ కేంద్రంలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలంటూ గురువారం టీవీఎస్ జేఏసీ ఆధ్వర్యంలో వరంగల్‌లో నిర్వహించే బస్సు యాత్రను జయప్రదం చేయాలని కేటీపీపీ జేఏసీ చైర్మన్ అల్లం ఓదెలు, కన్వీనర్ బీరెల్లి రాజు తెలిపారు. బుధవారం మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని కేటీపీపీలో ఆర్టిజన్ కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులను విద్యుత్ కన్వర్షన్ చేయాలంటూ హనుమకొండ నక్కలగుట్టలోని విద్యుత్ ఎస్ఈ ఆఫీస్ వద్ద తలపెట్టిన బస్సు యాత్రను విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు చిలువేరు మల్లయ్య, మామిళ్ల నాగరాజు, కోల శ్యామ్, ఇనుగాల కుమారస్వామి, కోశాధికారి గడదేశి మని రత్నం, బొమ్మకంటి రాజేందర్, బానోత్ నరసింహా, ధర్మారావు, కిరణ్‌రెడ్డి, మహేందర్, శంకర్ రమేశ్, వినోద్, వేణు, తిరుపతి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న గండ్ర గౌతమ్‌రెడి

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 5 : భూపాలపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈ నెల 22వ తేదీ నుంచి షావోలిన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉ మ్మడి వరంగల్ జిల్లా స్థాయి కరాటే, కుంగ్ ఫూ, తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోస్టర్ ఆవి ష్కరణ కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమానికి జీఎంఆర్ ట్రస్ట్ జనరల్ సెక్రటరీ, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు గౌతమ్‌రెడ్డి హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా మార్షల్ ఆర్ట్స్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ మూదాసి శ్రీనివాస్, టోర్నమెంట్ ఆర్గనైజర్ జీ అశోక్, అడ్వైజర్ కోల్లోజు దిలీప్, రిషి పాల్గొన్నారు.

నేడు మిరప పంటపై అవగాహన సదస్సు

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 5 : భూపాలపల్లి పట్టణంలోని భాస్కర్‌గడ్డ (డబుల్ బెడ్ రూమ్) సమీపంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మిరప సాగులో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు, మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు గురువారం శాస్త్రవేత్తలతో శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఉద్యానశాఖ అధికారి కే ప్రశాంత్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. కార్యక్రమం అనంతరం శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో మిరప పంటలు పరిశీలిస్తారని, కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో హాజరై సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళిని పాటించాలి

- కలెక్టర్ రాహుల్ శర్మ
- వివిధ పార్టీల ప్రతినిధులతో సమావేశం

కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న గ్రూప్-4 ఉద్యోగులు

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 5 : రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నియమావళిని పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయంలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించే అంశంపై జిల్లాలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కాటారం, భూపాలపల్లి సబ్ డివిజన్లు పరిధిలో పట్టభద్రులు, ఉపాధ్యాయుల శాసన మండలి సభ్యుల ఎన్నికలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో ఉపాధ్యాయుల శాసన మండలి ఎన్నికకు 215మంది పురుషులు, 114 మంది మహిళలు ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. వీరి కోసం భూపాలపల్లి, మొగుళ్లపల్లి, చిట్యాల, గణపురం, రేగొండ, టేకుమట్ల, గోరికొత్తపల్లిల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే కాటారం డివిజన్ పరిధిలోకి వచ్చే ఉపాధ్యాయ శాసనమండలిలో 64మంది పురుషులు, 19మంది మహిళలు ఓటు హక్కు వినియోగించుకోవడానికి మహదేవ్‌పూర్, మహాముత్తారం, మల్హార్ రావు, కాటారం, పలిమెలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో 1734మంది. పురుషులు, 749 మంది మహిళలు ఓటు హక్కు వినియోగానికి మహదేవపూర్, మహాముత్తారం, మల్హార్‌రావు, కాటారం, పలిమెలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న జారీ అయిందని, ఫిబ్రవరి 10వరకు నామినేషన్ దాఖలు చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 13వ రకు గడువు విధించారని తెలిపారు. ఫిబ్రవరి 27న ఉదయం 8నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, మార్చి 3వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహిస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయడానికి టీములు ఏర్పాటు చేశామని, ప్రచారానికి సంబంధించి అనుమతులు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, ఎంసీఎంసీ నోడల్ అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, ఇమామ్ బాబా, నవీన్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి..

ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ సూచించారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయంలో గ్రూప్-4 ద్వారా ఎంపికై కలెక్టరేట్‌లో విధులు నిర్వహి